క్లుప్తంగా

వేడుకగా అంకమ్మ కొలుపు



విశేషాలంకరణలో అంకమ్మ

ఏర్పేడు: మండలంలోని కందాడులో శనివారం అంకమ్మ కొలుపు పూజలు ఘనంగా జరిగాయి. అమ్మవారికి పలు రకాల అభిషేకాలతో విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో అంకమ్మ, మారెమ్మ, గంగమ్మ ముగ్గులను వేశారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరరాఘవరెడ్డి, నాగరాజు, జయరామయ్య, బత్తెయ్య, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

జయంత్‌కుమార్‌కు గౌరవ డాక్టరేట్



రేణిగుంట: రేణిగుంటకు చెందిన రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ డివిజనల్ అధ్యక్షుడు జయంత్‌కుమార్‌కు రాజస్థాన్‌కు చెందిన సన్‌రైజ్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. గోవాలోని రవీంద్రభవన్‌లో జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశేష సేవలను అందించిన వారికి గౌరవ డాక్టరేట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డివిజనల్ ట్రెజరర్ వీరన్న కూడా అవార్డును అందుకున్నారు. ప్రొఫెసర్ డాక్టర్ మురళీమోహన్‌రావు, డాక్టర్ గాడ్‌బోలె, సాగరం శ్రీధర్ చేతుల మీదుగా వీరు అవార్డులను అందుకున్నారు. రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హసన్ సాహెబ్, కార్యవర్గం వీరిని శనివారం అభినందించారు.

తెలుగు భాష ఔన్నత్యం గొప్పది



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బుచ్చినాయుడుకండ్రిగ: తెలుగుభాష ఔన్నత్యం చాలా గొప్పదని మండలంలోని కల్లివెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడ యువశ్రీ మురళి తెలిపారు. ఈనెల 29వ తేదీన వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని శనివారం పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు వారం రోజుల పాటు రోజుకో అంశంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి ఈనెల 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవం రోజున బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు సురేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా మహాలక్ష్మీ అమ్మవారి పుష్పయాగం



గ్రామంలో ఊరేగుతున్న మహాలక్ష్మీ అమ్మవారు

రామచంద్రాపురం: మండలంలోని నడవలూరులో వెలసిన కోదండ రామస్వామి ఆలయంలో శ్రీ జగన్మంగళ సౌభాగ్య దేవతా మహాలక్ష్మీ వ్రత మహోత్సవంలో భాగంగా శనివారం పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి స్నపన తిరుమంజనం, సహస్ర నామార్చన చేశారు. విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని రథంపై కొలువుదీర్చి గ్రామంలో ఊరేగించారు. సర్పంచి గణపతిరెడ్డి, నెన్నూరు డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు యోగానంద రెడ్డి, కేశవులురెడ్డి, దినకర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, పరశురాంరెడ్డి, గంగరామిరెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

18న శ్రీనివాస సేతుప్రారంభం

తిరుపతి తుడా: తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా టీటీడీ భాగస్వామ్యంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీనివాస సేతు వంతెన సెప్టెంబర్ 18వ తేదీన ప్రారంభించి నగర ప్రజలకు అంకితం చేయనున్నట్లు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేశారు. ఫ్లై ఓవర్ తుది దశ పనుల్లో భాగంగా చివరి మూడో సెగ్మెంట్ ఏర్పాటులో చిన్న ప్రమాదం చోటు చేసుకోవడంతో పనుల్లో కొంత ఆలస్యం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆ చివరి మూడు సెగ్మెంట్ల ఏర్పాటు ప్రక్రియను శనివారం మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరితతో కలిసి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి పూజలు చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను దష్టిలో ఉంచుకొని ఇప్పటికే మూడు ఫేజ్‌లలో పనులు పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చామన్నారు. చివరి దశ పనులు పూర్తి చేసి నగర ప్రజలకు అంకితం చేస్తామన్నారు. సుమారు రూ.650 కోట్లతో ఫ్లైఓవర్‌ను ఆధునిక పరిజ్ఞానంతో నిర్మించినట్టు తెలిపారు.

ఆదర్శంగా సత్యవేడు అభివృద్ధి



శిలాఫలకం ఆవిష్కరణలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



హాజరైన ప్రజలు, వైద్య సిబ్బంది

- వైద్యం కోసమే రూ.6కోట్లకు పైగా వ్యయం
- 97 సచివాలయాల పరిధిలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు
- అందరి సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధి
- నాగలాపురం పీహెచ్‌సీ భవనం ప్రారంభంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



నాగలాపురంలో అధునాతనంగా నిర్మించిన ఆస్పత్రి భవనం

వరదయ్యపాళెం: అందరి సమన్వయంతో సత్యవేడు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. ఇంతటి అభివృద్ధి ప్రతిపక్షనేతల కళ్లకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. నాగలాపురం మండల కేంద్రంలో రూ.2.35కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాడు–నేడు కార్యక్రమం ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో విద్య, వైద్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంలో వైద్యానికి సంబంధించి రూ.4 కోట్లతో నాగలాపురం, చిన్న పాండూరు పీహెచ్‌సీలకు నూతన భవనాలు నిర్మించామని, అలాగే దాసుకుప్పం, పిచ్చాటూరు, నారాయణవనం పీహెచ్‌సీ భవనాలను రూ.2కోట్లతో ఆధునికీకరణ పనులు చేపట్టినట్లు వివరించారు. ఒక్క వైద్యం కోసమే దాదాపుగా రూ. 6కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 97 సచివాలయాల పరిధిలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను సైతం అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. అందరి సమన్వయంతో నియోజకవర్గంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న ఎన్నికల లోపు పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేయిస్తామని తెలిపారు. అందుకు 7 మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు సమన్వయంతో చొరవ చూపాలన్నారు. సత్యవేడు నియోజకవర్గంలో ఎప్పటికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఇంతటి అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్ష పార్టీలు హర్షించాల్సి పోయి అనవసరపు ప్రకటనలతో ప్రజలను దృష్టి మరల్చేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ కుయుక్తులను ఎండగట్టేందుకు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంసిద్ధంగా ఉండాలన్నారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసేందుకు గ్రామ స్థాయి నుంచి పార్టీ శ్రేణులు ప్రజల్లో విస్తృత చైతన్యం కల్పించాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ అపరంజిరాజు, రైతు సలహా మండలి మండల అధ్యక్షుడు చిన్నదొరై, సీనియర్ నాయకుడు శ్యామ్, సర్పంచ్ సుధా, ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ కన్వీనర్ సురేష్, వైస్ ఎంపీపీ ఉదయ్‌రెడ్డి, వైద్యాధికారి విజయ్‌కుమార్, ఎంపీడీఓ పద్మజ, పుత్తూరు డీఎస్పీ శ్రీనివాసులు, సత్యవేడు సీఐ శివకుమార్ రెడ్డి, ఎస్‌ఐలు పురుషోత్తమ్ రెడ్డి, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడి సేవలో ఎమ్మెల్యే బియ్యపు మధు



ధ్వజస్తంభానికి మొక్కుకుంటున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి దంపతులు

రాపూరు: మండలంలోని పెంచలకోనలో ఉన్న పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, ఆంజనేయస్వామివారిని శనివారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఆయన సతీమణి శ్రీవాణి దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈఓ జనార్దన్‌రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, మూడు ఆలయాల్లో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వేదపండితులు వారికి ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు, లక్ష్మీ నరసింహుడి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి ఒక అజ్ఞాత భక్తుడు రూ.1,00,116 విరాళం అందజేసినట్లు ఈఓ తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్లు వితరణ

సత్యవేడు: మండలంలోని కొత్తమారికుప్పం పంచాయతీ ఎస్‌టీ కండ్రిగ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 40 మందికి అమెరికాలో నివాసం ఉంటున్న సత్యవేడుకు చెందిన ఎన్‌ఆర్‌ఐ దంపతులు బెల్లంకొండ రమేష్, భార్య సుమతి భోజనం ప్లేట్లు వితరణగా అందజేశారు. తాగు నీటి వసతికి డ్రమ్ము అందజేశారు. హెచ్‌ఎం వెంకటేశం, కోటీశ్వరం, స్కూల్ కమిటీ అధ్యక్షురాలు భవాని, సభ్యులు పాల్గొన్నారు.

వైభవం.. ద్రౌపదీదేవి రథోత్సవం



పాపానాయుడుపేటలో రథోత్సవం



అలుగు ఊరేగింపు



పూజల్లో పాల్గొన్న బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేటలో శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం ఆలయంలో స్వామి, అమ్మవార్ల విగ్రహాలకు పలు రకాల అభిషేకాలతో విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి పూజలు చేసి నూతన రథంలో కొలువుదీర్చారు. అనంతరం రథోత్సవం ప్రారంభమైంది. భక్తులు రథంపై ఉప్పు, మిరియాలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా అలుగు ఉత్సవం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా అలుగు ఉత్సవం ఘనంగా జరిగింది. పోతురాజుతో పాటు అలుగు(కత్తి), కుండను గ్రామ యువకులు పురవీధుల్లో ఊరేగించారు. ఇంటింటి వద్ద మహిళలు అలుగు, కుండకు పూజలు నిర్వహించారు. ఆలయంలో కుండపై అలుగును నిలిపారు. పలుప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి,అమ్మవార్ల దర్శించుకున్నారు.

పూజల్లో పాల్గొన్న బియ్యపు పవిత్రారెడ్డి

ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయ పూజల్లో శనివారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె, వైఎస్సార్ సీపీ రేణిగుంట ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆమె ఆలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్ లలిత, ఎంపీటీసీ సభ్యుడు మునిరాజా, ఆలయ మాజీ చైర్మెన్ అర్జున్ బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కరుణాకరన్, ఎస్‌ఎస్‌చంద్ర, దొరకృష్ణ, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపకేంద్రంలో అక్రమ కట్టడాలపై సీరియస్

- సిబ్బంది ఏం చేస్తున్నారని డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆగ్రహం
- వెంటనే ఆక్రమణలు తొలగించాలని ఆదేశం



తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ శ్రీహరి

నారాయణవనం: మండల కేంద్రంలోని బీసీ కాలనీ ఆరోగ్య ఉప కేంద్ర భవన స్థలంలో స్థానిక వీఆర్‌ఏ అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి కట్టడాలను తొలగించాలని వైద్యాధికారిని డీఎం అండ్ హెచ్‌వో శ్రీహరి ఆదేశించారు. శనివారం ఉదయం శ్రీహరి అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఆరోగ్య ఉపకేంద్ర స్థలంలో నిర్మాణం చేపడుతుంటే ఫీల్డ్ స్టాఫ్ ఎందుకు పట్టించు కోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాన్ని తొలగించి, ఆరోగ్య ఉపకేంద్రం, వెల్‌నెస్ భవణాల నిర్మాణాలకు ప్రతిపాదనలను పంపాలని మండల వైద్యాధికారి దర్శిత్ రాజ్, సీహెచ్‌వో శ్రీనివాసులును ఆదేశించారు. ఊరి మధ్యలో ఆస్పత్రి స్థలంలో భవనాలను కూల్చి, ఇంటి నిర్మాణం చేపడుతుంటే గుర్తించపోవడంపై క్షేత్ర స్థాయి సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే తహసీల్దార్, సీఐతో ఫోన్‌లో మాట్లాడారు. ఆక్రమణకు పాల్పడిన వీఆర్‌ఏపై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాజీ సర్పంచ్ కొండయ్య కుమారుడు పెరుమాళ్ తన వద్ద ఉన్న రికార్డులను వైద్యాధికారులకు చూపారు. 1971లో అప్పటి సర్పంచ్ కొండయ్య రూ.200 చెల్లించి దానా నరసింహులు నుంచి ఫ్యామిలీ ప్లానింగ్, హెల్త్ సబ్‌సెంటర్ల నిర్మాణానికి రిజిస్ట్రేషన్ చేయించిన స్థలంలో 2019లో అప్పటి తహసీల్దార్, ప్రస్తుత బీఎన్ కండ్రిగ తహసీల్దార్ హనుమాన్ నాయక్ డీకేటీ ఇంటి స్థల పట్టాను వీఆర్‌ఏ తల్లిమీద ఎలా ఇచ్చారో రెవెన్యూ అధికారులకే తెలియాలి. అద్దె గదిలో నడుస్తున్న వెల్‌నెస్ సెంటర్‌కు భవనం నిర్మించడంలో శ్రద్ధ చూపని సంబంధిత శాఖల అధికారులు స్థలం కబ్జాకు గురవుతున్నా చోద్యం చూస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.

భూ నిర్వాసితులకు నష్ట పరిహారం



రోడ్డు నిర్మాణం కోసం భూ నిర్వాసితుల వద్ద నుంచి వివరాలు సేకరిస్తున్న అధికారులు

- నెలబల్లి నుంచి పల్లమాల వరకు 4వే లేన్
- భూ నిర్వాసితులతో అధికారుల సమావేశం

బుచ్చినాయుడుకండ్రిగ: విశాఖ–చెన్నై కారిడార్ సంబంధించి నెలబల్లి నుంచి కొత్తపాళెం, భవానీ శంకరపురం మీదుగా పల్లమాల గ్రామం వరకు నిర్మించున్న ఫోర్ లేన్ రోడ్డు భూసేకరణ కోసం పల్లమాల, కొత్తపాళెం గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులతో నష్టపరిహారంపై తహసీల్దారు భార్గవి, భూసేకరణ డీటీ స్వామినాథ్ సమావేశం నిర్వహించారు. ఈ గ్రామాలకు చెందిన 20 మంది రైతులకు సంబంధించి 18 ఎకరాలు రోడ్డు ఏర్పాటు కోసం సేకరించనున్నారు. శుక్రవారం శనివారం తహసీల్దారు కార్యాలయంలో భూ నిర్వాసితులతో మాట్లాడి, భూ రికార్డులను పరిశీలించి, వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ–చెన్నై కారిడార్‌లో భాగంగా నెలబల్లి ఎన్‌హెచ్ నుంచి తొట్టంబేడు మండలం గుమ్మిడిగుంట, గొడమాల బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని పల్లమాల, కొత్తపాళెం, భవానీ శంకరపురం, గ్రామాల్లో 9.5 కిలోమీటర్లు దూరం ఫోర్ లేన్ రోడ్డు మంజూరు అయిందని తెలిపారు. ఫోర్‌లేన్ రోడ్డు కోసం భూమిని కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందని, రైతుల సందేహాలను, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ వెంకటసుబ్బయ్య, సర్వేయర్లు ప్రసాద్, మోహన్, వీఆర్‌ఓ భాస్కర్ పాల్గొన్నారు.

అల్లరను ప్రేరేపిస్తున్న బాబు, లోకేష్



ఏఎస్‌ఐ హబీబుల్లాకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఏర్పేడు: శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా టీడీపీ శ్రేణులను అల్లర్లకు ప్రేరేపిస్తున్న చంద్రబాబు, లోకేష్, అచ్చెన్నాయుడుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా మండల కన్వీనర్ కేశవులురెడ్డి, పలువురు నాయకులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు గతంలో పుంగనూరు, శ్రీకాళహస్తి, తాజాగా మాచెర్లలో టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రకటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. యువగళం సభల్లో ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, అధికారంలోకి వస్తే కేసుల్లో ఉన్న వారికే నామినేటెడ్ పదవులు ఇస్తామని రెచ్చగొట్టేలా ప్రసంగిస్తున్నారని తెలిపారు. ఈమేరకు ఏఎస్‌ఐ హబీబుల్లాకు వినతి పత్రం అందజేశారు. కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, నాయకులు మునిరామయ్య, మునికృష్ణారెడ్డి, శ్రీహరి, గోవిందరెడ్డి, సురేఖ, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా మహిళా సమానత్వ దినోత్సవం



శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ మహిళల డిగ్రీ కళాశాలలో శనివారం మహిళా సమానత్వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్వ విద్యార్థి, న్యాయవాది ప్రజ్ఞశ్రీ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఉన్నారన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత చదువులు చదవాలని తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే అనుకున్నది సాధించవచ్చన్నారు. ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ దీనదయాల్, అధ్యాపకులు శైలజ, నరసింహారావు, సుమతి, పద్మప్రియ, పద్మశాలిని, సుజాత, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వస్తువుల కొనుగోలులో జాగ్రత్తలు అవసరం



మాట్లాడుతున్న క్లబ్ అధ్యక్షుడు సురేష్

శ్రీకాళహస్తి: వినియోగదారులు వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త వహించాలని ప్రధానోధ్యాయురాలు రాజకుమారి అన్నారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం వినియోగ దారుల క్లబ్‌ను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులు అప్రమత్తంగా ఉంటూ కల్తీలపై పోరాటం చేయాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఉచితాలకు లొంగిపోకుండా ఉండాలని, బిల్లులు లేకుండా ఎలాంటి వస్తువులు కొనుగోలు చేయకూడదన్నారు. బిల్లులు ఉంటేనే మోస పోయిన సమయంలో వినియోగదారుల కమిషన్ నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ డిస్కౌంట్ల వలలో పడ కూడదని తెలిపారు. ఎప్పటికప్పుడు కల్తీలపై ప్రశ్నించాలని సూచించారు. విద్యార్థులతో క్లబ్‌ను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు రమేష్‌బాబు, రజియా తదితరులు పాల్గొన్నారు.

గజ వాహనంపై వీరభద్రస్వామి విహారం



గజ వాహనంపై శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి

నారాయణవనం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధంలోని శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి స్వామి, అమ్మవార్లు గజవాహనాన్ని అధిరోహించి గ్రామ వీధుల్లో విహరించారు. ఉదయం ఆలయాన్ని తెరచిన అర్చకులు నిత్య కైంకర్యాలను పూర్తి చేశారు. 10 గంటలకు భద్రకాళీ అమ్మవారు, వీరభద్రస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించి ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం ఉత్సవర్లను సర్వాంగ సుందరంగా అలంకరించి గజవాహనంపై కొలువుదీర్చి ఊరేగించారు. భక్తుల అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమాలను టీటీడీ స్థానిక ఆలయాల ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ ఏకాంబరం, ఆలయ అధికారి నాగరాజు, భద్రతా జమేదార్ రాజశేఖర్ తదితరులు పర్యవేక్షించారు.

నేడు రథోత్సవం

ఆదివారం సాయంత్రం రథోత్సవం, రాత్రి 7.30 గంటలకు ఆర్జిత కల్యాణోత్సవం జరుగుతుందని ఆలయ అధికారి నాగరాజు తెలిపారు. ఆర్జిత కల్యాణోత్సవంలో పాల్గొనే దంపతులు రూ. 500 చెల్లించి టికెట్ తీసుకోవాలని కోరారు.

ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ ప్రారంభం

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏపీ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు రమణయ్య శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో బడి మధ్యలో మానేసిన వారు, టెన్త్, ఇంటర్ ఫెయిల్ అయిన వారికి మళ్లీ చదువుకునే అవకాశం కల్పించేందుకు ఓపెన్‌స్కూల్(సార్వత్రిక విద్య) ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, పూర్తి వివరాలకు 9502527708 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

నూతన కల్యాణ మండపం ప్రారంభం



కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

శ్రీకాళహస్తి: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన ఆర్‌జీఆర్ కల్యాణ మండపాన్ని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం ప్రారంభించారు. ఆయనకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కల్యాణ మండపం మేనేజింగ్ డైరెక్టర్ బత్తిరెడ్డిని ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల సర్వే

వరదయ్యపాళెం: ఇంటింటి ఓటర్ల సర్వే పారదర్శకంగా జరగాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన వరదయ్యపాళెం తహసీల్దార్ కార్యాలయంలో ఇప్పటి వరకు మండలంలో నిర్వహించిన సర్వే వివరాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సర్వేలో బీఎల్‌ఓలు వివరాలను క్షుణ్ణంగా తెలుసుకుని నమోదు చేయాలని సూచించారు. నియోజకవర్గ సహాయ అధికారి చంద్రశేఖర్, తహసీల్దార్ గౌరీశంకరరావు, డిప్యూటీ తహసీల్దార్ శాంతి, ఆర్‌ఐ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, we inform the public at large that my client proposes to purchase all that the part and parcel of land admeasuring 1) Ac:2.40 Cents in Sy No.86/B) bearing Khata No.609 situated at Chinna Eetivakam Village, Satyavedu Mandal, Tirupati District from Slianmugam.R S/o Rajangam, Age:42years, R/o 113 East Street, Medhipalayam, Gummididpundi, Tiruvallur, Tamil Nadu - 601201 and 2) Ac: 5.66 Cents in Sy No.102/A & Ac: 2.25 cents in Sy no.102/B2 with total extent of Ac:7.91 Cents hearing Khata No.521 from S Dhamodharan S/o Jayarama Reddy Age: 53 years, R/o : Ponthavakkam Pallavada Post, Kunimklipoondi Taluk, Kannambakkam, Tiruvallur, Tamil Nadu-601202, If any person is having any valid title or any legally enforceable ctaim over the below mentioned schedule property, please send his/her/their objections in the registered post with acknowledgment due to the below mentioned address within 7 days from the date of this publication If no objections are received within the 7 days, my client shall treat the property as unencumbered property and purchase the property. If any Objections are received after 7 days from the date of the publication, they shall not bind my client and shall not affect the title of my client to the property under the ensuing sale deed.

SCHEDULE PROPERTY

All that agriculture land to an extent of land admeasuring 1) Ac:2.40 Cents in Sy No.86/B 2) Ac:5.66 Cents in Sy No.102/A, Ac: 2.25 cents in Sy no.102/B2 with combined total extent of Ac:10.31Cents situated at Chinna Eetivakam Village, Satyavedu Mandal, Tirupati District hereunder is adjacent to each other and combinedly having boundaries as follows; North : Prosperity in Survey No : 84&87 South : Prosperity in Survey No : 102 East : Prosperity in Survey No : 86/2 West : Prosperity in Survey No : 87

D. RAJESH KUMAR, Advocate,
Office: H.NO.11-6-291/A, Flat no.103, JSVHomes, Cherukuthota Colony, Saroornagar, Hyderabad-500035, Cell: 9908006459